మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

బుధవారం 20 డిసెంబర్ 2023 పేజీలు 8

# కొత్తమండలాల ఏర్పాటుపై చిగురిస్తున్న ఆశలు

## - సియం సొంత జిల్లాల్లో 3 మండలాలకు ప్రతిపాదనలు
## - ముఖ్యమంత్రిని కలిసిన నారాయణపేట ఎమ్మెల్యే

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** పరిపాలన సౌలభ్యం కోసం గత బిఆర్‌యస్ ప్రభుత్వం చిన్న జిల్లాలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. పనిలోపనిగా ఆయా ప్రాంతాల నుండి డివిజన్, నియోజకవర్గం, మండలం



సియం రేవంత్ రెడ్డిని కలిసిన నారాయణపేట ఎమ్మెల్యే డా॥ ఫర్నికా రెడ్డి

ఏర్పాటు చేయాలని ఎవరికి వారుగా డిమాండ్ చేస్తూ వచ్చారు. అయితే ప్రజల డిమాండ్ బట్టి అప్పట్లో కొత్త మండలాలు కూడా కొన్నింటిని మంజూరు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్ళీ మండలాల ప్రతిపాదన తెరపైకి వచ్చాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత జిల్లా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ముఖ్యంగా నారాయణపేట జిల్లాలో మూడు మండలాల ఏర్పాట్ల డిమాండ్లు ఎప్పటి నుంచో డిమాండ్ ఉంది. కోటకొండ, గార్లాపహాడ్, కాన్‌కూర్తి గ్రామాలు మేజర్ గ్రామాలతో పాటు జనాభ విస్తరణ పరంగా మండలానికి కావలసి అర్హతలు అన్ని ఉన్నాయని ఆయా గ్రామస్తులు అంటున్నారు. గార్లపహాడ్, కోటకొండ గ్రామస్తులు పట్టుబట్టి మండలం ఏర్పాటు కోసం ఎంతో కాలంగా ఉద్యమం చేశారు. ఈ నేపథ్యంలో బిఆర్‌యస్ ప్రభుత్వం గద్దె దిగడం, కొత్త మండలాల ఏర్పాటు కలగానే మిగిలిపోవడం జరిగింది. అయితే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తప్పకుండా కొత్తమండలాలను ఏర్పాటు చేస్తామని ప్రజలకు వాగ్దానం చేశారు. మొట్టమొదటి సారిగా మహిళ ఎమ్మెల్యేగా నారాయణపేట నియోజకవర్గం నుండి గెలుపొందిన డా॥ చిట్టెం ఫర్నిక రెడ్డి కొత్త మండలాలపై దృష్టి పెట్టారు. ఎన్నికల్లో తనను ఆదరించిన ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు ఈ అంశంపై ఫోకస్ పెట్టారు. తన మేనమామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంభం శివకుమార్ రెడ్డి, తన తల్లి ఐఏయస్ అధికారిని లక్ష్మీతో కలిసి నేరుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. నారాయణపేట నియోజకవర్గం గత పాలకుల నిర్లక్ష్యం వల్ల వెనకబాటుకు గురికావడం అవినీతి దౌర్జన్య పాలన కారణంగా ప్రజలు పడిన కష్టాల గురించి సియంకు తెలియజేశారు. అదేవిధంగా సియం సొంత జిల్లా నారాయణపేట పరిధిలో కోటకొండ, గార్లపహాడ్, కాన్‌కూర్తి ప్రాంతాలను మండలాలుగా ప్రకటించాలని కోరుతు వినతి పత్రం సమర్పించారు. స్వయంగా ముఖ్యమంత్రికి జిల్లాపై పూర్తి పట్టు ఉన్న కారణంగా ఖచ్చితంగా కొత్త మండలాలు ఏర్పాట్లు అయితాయి అని ప్రజలు భావిస్తున్నారు. ఇందుకు ముఖ్యమంత్రి కూడా సానుకూలంగా స్పందించారు.

# అవినీతిపరుల భరతం పడతా

## - అభయుడి ఆలయంలో అవినీతి రాజ్యమేలింది.
## - అధికార పార్టీ నాయకులు 9 సంవత్సరాల్లో అభయుడి ఆదాయాన్ని కొల్లగొట్టారు
## - జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి



**ఊర్కొండ, మేజర్ న్యూస్:** మండలంలోని ఊర్కొండపేట అభయాంజనేయ స్వామి ఆలయంలో అవినీతికి పాల్పడిన వారి భరతం పడతానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన ఆలయం ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల్లో అధికార పార్టీ నాయకులు అభయాంజనేయ స్వామి ఆలయంలో భక్తుల నుండి వచ్చిన ఆదాయాన్ని తమ అవసరాలకు వాడుకొని పబ్బం గడిపారని విమర్శించారు. కందువాలు, తీర్థ ప్రసాదాల పేరుతో ఏడు లక్షల రూపాయలను తమ

మిగతా 2లో

## సర్పంచ్‌లు, అధికారులు
# సమన్వయంతో పనిచేయాలి

## - సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**గద్వాల మేజర్ న్యూస్ :** గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గ్రామంలోని సర్పంచ్ లు, అధికారులు సమన్వయంతో పని చేయాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల మండలం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఎంపీపీ, జడ్పీ వైస్ చైర్మన్ లు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. అదే విధంగా ఎమ్మెల్యే గా రెండో సారి గెలుపొందిన సందర్భంగా గద్వాల మండలం సర్పంచులు ఎంపీటీసీ శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో తొలి సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ వ్యాప్తంగా గ్రామ పంచాయతీలకు టాక్టర్ ను కేటాయించడం జరిగిందని, ప్రతి ఒక్కరు గ్రామంలోని డంపింగ్ యార్డ్, స్మశానవాటికలో, తడి చెత్త పొడి చెత్త, హరిత హారం లో భాగంగా మొక్కలు నాటడం వాటిని సంరక్షించాలని అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో తొలి సీఎం

మిగతా 2లో





## పార్టీలకతీతంగా..
# మఖ్తల్ అభివృద్ధికి కృషి

## - ఢిల్లీ టూర్ కాదని.. మక్తల్ జాతర కోసం వచ్చా..
## - సమావేశాలకు అధికారులు రావాల్సిందే
## - మఖ్తల్ గ్రామ పంచాయితీ నుంచే రాజకీయ ప్రస్థానం ప్రారంభం
## - సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి




**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** ఢిల్లీ వేదికగా అత్యవసర సమావేశంకు హాజరు కావలసి ఉన్న మక్తల్ జాతరకు అత్యంత ప్రాముఖ్యత ఇచ్చి ఢిల్లీ టూర్ను రద్దు చేసుకొని మరి మక్తల్ మున్సిపల్ సమావేశానికి హాజరయ్యేందుకు వచ్చానని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ పావని మల్లికార్జున్ అధ్యక్షతన జరిగిన మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఎన్నికల తర్వాత తొలిసారి మున్సిపల్ సర్వసభ్య సమావేశం నిర్వహించడంతో... కౌన్సిల్ సభ్యులు, అధికారులు, సిబ్బంది ఎమ్మెల్యేను శాలువా కప్పి సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అజెండాలో భాగంగా 11 అంశాలపై చర్చ జరగగా... చివరి అంశమైన 11వ అంశం మినహా... మిగతా పది అంశాలకు కౌన్సిల్ సభ్యులు ఏక గ్రీవంగా ఆమోదం తెలిపారు. బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు, సివిల్ శానిటేషన్ పనుల కోసం రెండు లక్షలు, గుంతలు పూడ్చేందుకు 50,000, ట్రాక్టర్ రిపేర్ కోసం లక్ష, రోడ్ స్వీపింగ్ మిషన్ రిపేర్ కోసం 20000, మోటార్లల పేర్లు

మిగతా 2లో

## అవినీతిపరుల భరతం పడతా

(మొదటిపేజీ తరువాయి)

అవసరాలకు అనుగుణంగా వాడుకొని స్వామివారిని నట్టేట ముంచారని తెలిపారు. అటువంటి వారిపై చర్యలు తీసుకునే విధంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులను నివేదికలు అందజేస్తానని పేర్కొన్నారు. ఆలయం భూములను కబ్జా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయని తహశీల్దార్ చెన్నకిష్టన్న, ఆలయం కార్యనిర్వాహణాధికారి శ్రీనివాస్ రెడ్డిలు సర్వే చేయించి కబ్జా కోరల నుండి ఆలయ భూములను రక్షించాలని ఆదేశించినట్లు తెలిపారు. కబ్జా కు గురైనట్లు తేలితే అటువంటి వారిపై చట్టపరమైనటువంటి చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా ఆలయంలో స్వామివారి దర్శనం కోసం వచ్చే వారిని ఇప్పటినుండి కండువాలు కప్పడం మానుకోవాలని, తీర్థప్రసాదాలు ఇవ్వడం బంద్ చేసుకోవాలని ఆలయ సిబ్బందిని సూచించారు. వారం రోజుల్లో ఆదాయం వ్యయాల వివరాల నివేదిక అందజేయాలని ఆలయ కార్య నిర్వాహణాధికారి శ్రీనివాస్ రెడ్డికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అధికారులు ఉన్నారు.

## సమన్వయంతో పనిచేయాలి

(మొదటిపేజీ తరువాయి)

కేసీఆర్ నేతృతంలో పార్టీలకతీతంగా అన్ని గ్రామపంచాయతీ లో అభివృద్ధిలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అమలు చేసి కార్యక్రమాలను అన్ని గ్రామ పంచాయతీలో నిర్వహిస్తూ అన్ని వర్గాల ప్రజలను ప్రభుత్వం తరఫున అన్ని గ్రామాలలో అభివృద్ధికి కృషి చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి గ్రామంలో అన్ని సౌకర్యాలతో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రైతు వేదికలు, బస్తీ దవఖానా , ఏర్పాటుచేసి ప్రపంచ దేశాలకు తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. గ్రామాలలో పంచాయతీలు సర్పంచులు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు కార్యక్రమాలు గ్రామాలలో చిరస్థాయిగా ఉంటాయని, గతంలో 60 ఏళ్లు పాలించిన నాయకుల వల్ల సాధ్యం కానీ గ్రామాల అభివృద్ధి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తో సాధ్యం కావడం జరిగిందన్నారు. గాంధీజీ కలలగన్న గ్రామ స్వరాజ్యాన్ని కెసిఆర్ సారథ్యంలో నిజం చేసుకోవడం జరిగిందని తెలిపారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల కొంత ఇబ్బంది కలగవచ్చును కాబట్టి ప్రతి ఒక్కరూ వాటిని ఎదుర్కొని ముందుకు వెళ్లాలి అన్ని విధాలుగా ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని అన్నారు. గద్వాల నియోజకవర్గ ప్రజలందరి ఆశీస్సులతో మరొక్కసారి అవకాశం కల్పించినందుకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జడ్పీ వైస్ చైర్మన్ సరోజమ్మ రమేష్ నాయుడు, ఎంపీపీ ప్రతాప్ గౌడ్, వైస్ ఎంపీపీ దామోదర్, మండలం రైతు బంధు సమితి అధ్యక్షుడు గోపి రెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు అశోక్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటీసీలు సెక్రెటరీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేట ఎమ్మెల్యేని కలిసిన రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు ముకుందం రెడ్డి




**మరికల్ మేజర్ న్యూస్ :** నారాయణ పేట నియోజకవర్గం నూతనంగా తొలి మహిళ ఎమ్మెల్యేగా గెలిచిన చిట్టెంపర్ణిక రెడ్డిని మంగళవారం రోజు సివిఆర్ బంగ్లా దగ్గర మర్యాదపూర్వకంగా కలిసి పూల వేసి శాల్వాతో సన్మానించడం నిర్వహించడం జరిగింది.మరికల్ మండల అధ్యక్షుడు ముకుంద రెడ్డి వైస్ ప్రెసిడెంట్ జనార్ధన్ కోశాధికారి సత్య రెడ్డి తిరుపతి రెడ్డి నరసింహులు గౌడ్ నీలి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం కరపత్రిక ఆవిష్కరణ



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం కరపత్రికను మంగళవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా లో గల జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద మాదిగ డైరీ కి సంబంధించిన కరపత్రాన్ని మంగళవారం ఆవిష్కరించినట్లు తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం జిల్లా ఇన్చార్జి, రాజాపూర్ మండలం చెన్నవెల్లి గ్రామానికి చెందిన గువ్వల లక్ష్మణ్ తెలిపారు. ఈనెల మూడవ తేదీన హైదరాబాద్ లో తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం డైరీని ఆవిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు. డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంతోపాటు జిల్లాలోని వివిధ గ్రామాలు, పట్టణాలకు చెందిన మాదిగ కులస్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు. కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ జాతర కమిటీ అధ్యక్షుడు బోయపల్లి నర్సింలు, జాన్సన్ బాబుపొట్ట యాదయ్య, రాజపూర్ మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## పార్టీలకతీతంగా మక్తల్ అభివృద్ధికి కృషి

(మొదటిపేజీ తరువాయి)

పైప్లైన్ లీకేజీల రిపేర్ కోసం 2 లక్షలు, పనిమట్ల రిపేర్ కోసం 85000, స్టేషనరీ కోసం 50,000, జాతర సందర్భంగా టాయిలెట్లు ఏర్పాటు కోసం 2.5 లక్షలు ఖర్చు చేసేందుకు ఆమోదముద్ర వేశారు. అనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... 2001లో 26 ఏళ్ల వయసులో మక్తల్ గ్రామపంచాయతీకి సర్పంచ్ గా ఎన్నికయ్యానని, ఇక్కడి నుంచి తన రాజకీయ ప్రస్థానం ప్రారంభమైందని గుర్తు చేసుకున్నారు . తన హయాంలో టిడిపికి చెందిన ఎల్లారెడ్డి మినిస్టర్‌గా, ఎంపీపీగా బిజెపికి చెందిన కొండయ్య, సర్పంచ్‌గా కాంగ్రెస్‌కు చెందిన తాను కలిసి పనిచేశామని అన్నారు. మక్తల్‌పట్టణ వాసిగా తాను ఎమ్మెల్యేగా ఆయన... పార్టీలకతీతంగా అన్ని వార్డు సభ్యులకు తన వంతుగా తన నిధుల నుంచి అభివృద్ధి కోసం కేటాయిస్తానని హామీ ఇచ్చారు. మక్తల్ జాతర సందర్భంగా పడమటి ఆంజనేయ స్వామికి పట్టు వస్త్రాల సమర్పించే సాంప్రదాయం తాను ప్రారంభించామని... మునిసిపల్ చైర్మన్ గా ఎన్నికైన వ్యక్తి ఈ సంప్రదాయాన్ని కొనసాగించాలని సూచించారు. కనివిని ఎరుగని రీతిలో మక్తల్ జాతరను బ్రహ్మాండంగా జరుపుకుందామని సూచించారు. మున్సిపాలిటీ సమావేశాలకు అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని, ప్రతి ఒక్కరికి తెలియజేయాలని తర్వాత సమావేశాలకు రాకపోతే వారిపై చర్యలు తీసుకునే విధంగా చేపట్టాలని కమిషనర్‌కు సూచించారు. పలువురు సభ్యులు తమ వార్డులలో సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమావేశానికి ఇద్దరు వార్డు కౌన్సిలర్లు మినహా...14 మంది హాజరయ్యారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అఖిల రాజశేఖర్ రెడ్డి, కమిషనర్ బలరాం నాయక్, ఏఈ నాగశివ, వార్డు కౌన్సిలర్లు రాధికా శేషగిరి, గొల్లపల్లి శంకరమ్మ, ప్రసన్న, కర్ని లక్ష్మి, ఈసరి కౌసల్య, అర్చన, చీరాల సత్యనారాయణ, మొగులప్ప, జగ్గలి రాములు, శ్వేత, ఇర్ఫానా సుల్తానా, సిబ్బంది తిమ్మప్ప, టౌన్ ప్లానర్ కిరణ్, స్పెషల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యేలు

### - ఎమ్మెల్యే స్వగృహంలో విందుకు హాజరైన మంత్రి జూపల్లి కృష్ణారావు





**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామిని మంగళవారం ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు దర్శించుకున్నారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ లు శ్రీ కురుమూర్తి స్వామి కొండకు చేరుకోగానే ఆలయ అధికారులు స్వాగతం పలుకుతూ కొండపై ఉన్న ప్రధాన ముఖ ద్వారం వద్దకు చేరుకోగానే ఆలయ మర్యాదలు భాగంగా అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అక్కడి నుండి నేరుగా స్వామివారి ప్రధానాలయంలోని శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు ఎమ్మెల్యేలకు శాలు తో సత్కరించి ఆలయ విశిష్టత వివరించి ఆశీర్వచనాలు చేశారు.కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర రెడ్డి ప్రతిరూపమైన శ్రీ కురుమూర్తి స్వామి దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని ఎమ్మెల్యేలు తెలిపారు.స్వామివారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర, ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలు సుభిక్షంగా జీవించాలని వారు కోరారు.అక్కడి నుండి నేరుగా ఎమ్మెల్యే జిఎంఆర్ స్వగ్రామమైన దమగ్నపూర్ లోని ఆయన స్వగృహానికి చేరుకున్నారు.అక్కడికి మంత్రి జూపల్లి కృష్ణారావు, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి రావడంతో అక్కడ ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.విరితోపాటు నియోజకవర్గంలోని పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి ఘన స్వాగతం



**ఊర్కొండ, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యేగా ఎన్నికై మొదటిసారి ఊర్కొండ మండల కేంద్రానికి విచ్చేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ గజమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. ఊర్కొండలో హాజరత్ సయ్యద్ యుసుఫోద్దీన్ దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఎమ్మెల్యేగా అనిరుధ్ రెడ్డి విజయం సాధించడంతో సీనియర్ నాయకుడు ఆయూబ్ పాషా పాదయాత్ర నిర్వహించగా అందుకు మద్దతుగా ఎమ్మెల్యే పాదయాత్ర గా అభయాంజనేయ స్వామి ఆలయం చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాధారం సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి, సర్పంచులు వీరెడ్డి పర్వత రెడ్డి, తలసాని అనిల్ రెడ్డి, రజిత కృష్ణయ్య, నాయకులు తిరుపతి రెడ్డి, విరస్వామి, దుబ్బమల్లేష్, రమేష్ నాయక్, మనోహర్ రెడ్డి, బోయ రవి, అరిఫ్, దారారాజు, గణేష్, ఆదినారాయణ.దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిని సన్మానించిన గిరిగౌడ్ : శబరిమల ప్రసాదం అందించి శుభాకాంక్షలు తెలిపిన గిరిగౌడ్



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** జడ్చర్ల శాసన సభ్యులుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, రంగారెడ్డిగూడ గ్రామానికి చెందిన జనంపల్లి అనిరుధ్ రెడ్డి జడ్చర్ల ఎమ్మెల్యేగా గెలుపొందుతే శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకుంటానని మొక్కుకున్నాని యువజన కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ, రాజాపూర్ మండలం దోండ్లపల్లి గ్రామానికి చెందిన గిరిగౌడ్ తెలిపారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకున్నానని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గిరిగౌడ్ తెలిపారు. ఈమేరకు మంగళవారం శబరిమల నుంచి తీసుకువచ్చిన అయ్యప్ప స్వామి ప్రసాదాన్ని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిని కలిసి శాలువాతో సన్మానించి అయ్యప్ప స్వామి ప్రసాదాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేసినట్టు గిరి గౌడ్ తెలిపారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిని సన్మానించిన వారిలో గిరిగౌడ్ తో పాటు యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# అనిరుధ్ రెడ్డి గెలుపు సందర్భంగా పాదయాత్ర

### : రాజాపూర్‌లో పాదయాత్రకు స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** జడ్చర్ల శాసనసభ్యులుగా జనంపల్లి అనిరుద్ రెడ్డి అలాగే షాద్ నగర్ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వీర్లపల్లి శంకర్ గెలుపును పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా తిమ్మాపూర్ నుంచి తిరుమల తిరుపతి దేవస్థానం వరకు కాంగ్రెస్ పార్టీ గెలిచిన సందర్భంగా పాదయాత్ర చేస్తున్న మహేంద్ర కు మంగళవారం రాజాపూర్ మండల కేంద్రంలో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యేగా వీర్లపల్లి శంకర్, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి గెలుపు మేరకు పాదయాత్ర చేస్తున్న మహేంద్రను రాజపూర్ మండల కేంద్రంలో స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అంతకుముందు రాజాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి తిమ్మాపూర్ మహేంద్ర పాదయాత్ర విజయవంతం కావాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు ఆకాంక్షించారు. స్వాగతం పలికిన వారిలో రాజాపూర్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో ఉన్నారు.

## ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం

**ఆత్మకూరు మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీలోని బీసీ కాలనీలో లచ్చిరెడ్డి అనే రైతు పశువుల మేత కోసం గడ్డివాములు కొన్ని రోజుల క్రితం ఏర్పాటు చేసుకున్నాడు మంగళవారం ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని గడ్డివాము దగ్ధమైంది గడ్డివాము విలువ 50 వేలకు పైగా నష్టం వాటిల్లిందని లచ్చిరెడ్డి రైతు తెలిపారు. అగ్నిమాపక అధికారులకు సమాచారం అందజేయడంతో సిబ్బంది ఫైర్ ఇంజన్ తో అక్కడికి చేరుకుని మంటలను ఆర్పి వేశారు.

## నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలి



**మానవపాడు మేజర్ న్యూస్ :** గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీల నిర్వహణపై శ్రద్ధ ఉంచాలని ఏ మాత్రం నిర్లక్ష్యం చేసిన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో రమణరావు హెచ్చరించారు. మంగళవారం జల్లాపురం, బోరవెల్లి, చందూరు, పల్లెపాడు గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీలను పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రతి గ్రామ పంచాయతీ లో పదివేల మొక్కలు పెంచుకునేందుకు నర్సరీలు ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు ఉన్నందున ఏ మాత్రం నిర్లక్ష్యం చేయరదన్నారు.త్వరితగతిన బ్యాగ్ ఫిల్లింగ్ పనులు పూర్తి చేసి విత్తనాలు వేయాలని అలాగే మొక్కల ఎదుగుదలకు జీవామృతం తయారు చేసుకునేందుకు అందుకు అవసరమైన సామగ్రిని సమకూర్చుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రమేష్,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ సందర్భంగా అయిజ పట్టణంను ముస్తాబు చేస్తున్న మున్సిపల్ అధికారులు



**అయిజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ పరిధిలోని వీధి దీపాలను , హైమస్ట్ లైట్లను , విద్యుదీకరణ లో భాగంగా సరిగా పనిచేయని తీసివేసి కొత్త వాటిని మారుస్తూ రాబోయే క్రిస్మస్ పండుగ ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలకు మంచి వాతావరణం కల్పించాలని విద్యుత్ ని పనులు పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టి ఐజ పట్టణ పరిధిలోని కాలనీలను సుందరీకరణగా మారుస్తూ ప్రజలకు మంచి చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. పండగ జరిగే రెండు రోజులు ప్రజలకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో పట్టణమును ఉంచాలని మున్సిపాలిటీ సిబ్బందికి చైర్మన్ చిన్నదేవన్న కమిషనర్ నిత్యానంద్ ఏ ఈ గోపాల్ మేనేజర్ రాజేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన అలంపూర్ ఎమ్మెల్యే విజేయుడు



**మానవపాడు మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన కుర్వ మద్దిలేటి మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న అలంపూర్ ఎమ్మెల్యే విజేయుడు ఆ కుటుంబాన్ని పరామర్శించారు.మద్దిలేటి ఆత్మకి శాంతి చేసుకురాలని ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.మృతుడు కుర్వ మద్దిలేటికి ఒక కూతురు,ఒక బాబు ఉన్నారు.మృతుడు దివ్యా%శీ%గుడు కావడంతో మండల కేంద్రంలో ఓ చిన్న పాటి కిరాణం షాపు నిర్వహిస్తూ కుటుంబ పోషణ చేసుకుంటున్నాడు.ఎమ్మెల్యే విజేయుడు వెంట స్థానిక నాయకులు దామోదర్ రెడ్డి,హరనాథ్ రెడ్డి,నారాయణరెడ్డి,శ్రీకాంత్ రెడ్డి గొల్ల వెంకట్రాముడు,నేతాజీ గౌడ్,కాంట్రాక్ట్ నాగన్న,ఆశన్న ,శ్రీను తదితరులు ఉన్నారు.

## వన్ ఫోర్ వన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో షూ పంపిణీ.




**అయిజ మేజర్ న్యూస్ :** అయిజ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లోని విద్యార్థులకు వన్ ఫోర్ వన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఫుట్ బాల్ షూ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మునిసిపల్ చైర్మన్ చిన్న దేవన్న పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో మానసిక ఆనందానికి ఆటలు కూడా అంతే ముఖ్యమని,ముందుగా చదువుల్లో పై స్థాయి సాధించి ఉన్నత శిఖరాలను అందుకోవాలని,మీరు చదువుచున్న పాఠశాలకు,మీ ఊరికి మంచి పేరు తీసుకు రావాలని అన్నారు.తర్వాత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్ దాయాల్ మాట్లాడుతూ క్రీడల పరంగా మన దేశం అభివృద్ధి చెందాలంటే విద్యార్థులు క్రీడలలో రాణించాలనే ఉద్దేశ్యంతో ఫుట్ ఫర్ ఆల్ అనే జర్మనీ సంస్థ ఫుట్ బాల్ లను, షూ లను వన్ ఫర్ వన్ అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా అయిజ బాలుర ఉన్నత పాఠశాలకు పంపిణీ చేయడం చాలా ఆనందకరం. ఫుట్ బాల్ ఆటకు ప్రపంచంలోనే పేరు గాంచిన దేశంగా జర్మనీ దేశం విరాజిల్లుతుందని, ప్రపంచంలోనే మేటి ఆటగాళ్ళు జర్మనీలో ఉన్నారని అటువంటి జర్మనీ దేశం మిగతా దేశాలకు ఈ ఆటను పరిచయం చేయాలనే ఉద్దేశ్యంతో మన దేశానికి వన్ ఫర్ వన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా పేద యువతకు షూ ఫుట్ బాల్ లను పంపిణీ చేసిందని తెలిపారు. అటువంటి సంస్థకు, వ్యవస్థాపకులకు, అధ్యక్షులు సులామితమ్మ,కార్యదర్శి ఈదన్న, సభ్యులు జయంతుడు మొదలగు వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వన్ ఫర్ వన్ సంస్థ సభ్యులు దేవేందర్, పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్,తిమ్మప్ప,లక్ష్మన్న,రాజేశ్వరెడ్డి, పియిటి పరుశారాం మొదలగువారు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఖో.ఖోలో పాల్గొన్న ఐజ బ్రైట్ స్టార్ స్కూల్ విద్యార్థులు



**ఐజ మేజర్ న్యూస్ :** ఖో- ఖో లో రాష్ట్రస్థాయి కి బ్రైట్ స్టార్ స్కూల్ విద్యార్థి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14 ఇయర్స్ బాయ్స్ అండ్ గర్ల్స్ ఖో ఖో, కొమరం భీమ్ అసిఫాబాద్ లో నేటి నుండి శుక్రవారం, రాష్ట్రస్థాయి ఖో ఖో టోర్నమెంట్ నిర్వహించబడును బ్రైట్ స్టార్ హై స్కూల్లో ఏడవ తరగతి చదువుతున్న కిరణ్ విద్యార్థి ఎంపిక పట్ల జెపి ఎ స్టర్ అభినందించారు మండల స్థాయి నుండి (ఉత్త నూర్ ఎన్టీ ఆ ర్ మినీ స్టేడియంలో జరిగిన )జోగులాంబ గద్వాల జిల్లా స్థాయి సెలక్షన్ కం టోర్నమెంట్లో సెలెక్ట్ అయి (ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలు) పాతపాలెంలో నిర్వహించిన జోనల్ లో చక్కటి క్రీడా నే పుణ్యం ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపీ కావడం జరిగింది , ఈ సందర్భంగా ఎస్తేరు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ క్రీడల యొక్క ప్రాముఖ్యతను తెలుసుకొని క్రీడలు ఆడడం వలన శరీర దృఢత్వం, మానసిక ఉల్లాసం, లీడర్షిప్ క్వాలిటీస్, క్రమశిక్షణ , అలవర్చు కుంటారని తెలియజేశారు. పి.దివ్య జ్యోతి క్రీడలను ఉద్దేశించి క్రీడలలో రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి ,అంతర్జాతీయ స్థాయి, పోటీలలో పాల్గొనడం వల్ల పాఠశాలకు తల్లిదండ్రులకు జన్మనిచ్చిన ఊరికి రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు వస్తాయని తెలియజేశారు క్రీడాకారుని ఎంపిక కు కృషి చేసిన సుబ్బన్న పి.ఇ.టి ను అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ చిన్న దేవన్న





**ఐజ మేజర్ న్యూస్ :** క్రిస్మస్ సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ చిన్నదేవన్న.ఐజ పట్టణంలోని ఎస్సీ కాలనీలో బుచ్చిబాబు స్టేడియంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన అనంతరం మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న మాట్లాడుతూ యువతి యువకులకు ప్రస్తుత కాలంలో ఉరుకుల పరుగుల జీవితంలో విశ్రాంతి లేకుండా వారి యొక్క జీవితాన్ని గడుపుతున్న యువకులకు ఆటలు ఎంతో ఉల్లాసాన్నిస్తాయని ఆటలు ఆడితే శారీరక శ్రమను కలిగించి ఆరోగ్యంగా ఉంచుతాయని యువకులకు సూచించారు. ఈ కార్యక్రమంకు మొదటి బహుమతి ఇచ్చిన దాత మేకల ఈదన్న రెండో బహుమతి దాత తప్పడి సాగర్ మూడో బహుమతి దాత ముక్కిడి ప్రభాకర్, ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు కమిషనర్ నిత్యానందన్ , ఏఈ గోపాల్, మేనేజర్ రాజేష్, గుపాటి యుగేందర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన 67వ ఎస్ జి ఎఫ్ ఉమ్మడి జిల్లా జోనల్ స్థాయి తైక్వాండో పోటీలు



**గద్వాల మేజర్ న్యూస్ :** అండర్ 14, అండర్ 17 బాలురు, బాలికల విభాగంలో జోగుళాంబ గద్వాల జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ పి జితేందర్ పిడి, ఎం కృష్ణయ్య కన్వీనర్, కె నరసింహారాజు, కో కన్వీనర్ ల ఆధ్వర్యంలో జరుగుతున్న 67వ ఎస్ జి ఎఫ్ ఉమ్మడి జిల్లా జోనల్ స్థాయి తైక్వాండో పోటీలను పోటీలను జోగులాంబ గద్వాల జిల్లా డి వై ఎస్ ఓ బిఎస్.ఆనంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. జోగులంబ గద్వాల జిల్లా కేంద్రంలోని వాల్మీకి భవనంలో తైక్వాండో పోటీలు మంగళవారం ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యాయి. ఈ పోటీల్లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్న తైక్వాండో క్రీడాకారులు 160 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు ఈ నెల 21 నుండి 23 వరకు వికారాబాద్ జిల్లా లో జరిగే రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ తైక్వాండో పోటిలకు ఎంపిక అవుతారని తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మాస్టర్ శ్రీహరి తెలిపారు.

## బిజినేపల్లిలో ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు



**బిజినపల్లి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని మాస్టర్ మైండ్స్ స్కూల్ గ్రౌండ్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను మంగళవారం నిర్వహించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని నారాయణపేట, జోగలాంబ గద్వాల, వనపర్తి, నాగర్ కర్నూల్- మహబూబ్ నగర్ జిల్లాల నుంచి రెండు జట్ల చొప్పున బాలుర, బాలికల 10 జట్లు పోటీ పడ్డాయి. పోటీల్లో గెలుపొందిన జట్లకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయడంతో పాటు ఉత్తమ ప్రతిభ కనబర్చిన 12 మంది చొప్పున ఎంపిక చేసి ఉమ్మడి జిల్లా బాలుర, బాలిక జట్లను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయిలో పోటీపడేందుకు ఉమ్మడి జిల్లా జట్టును ఎంపిక చేయనున్నట్లు నిర్వహకులు పేర్కొన్నారు. క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ నెల్లికంటి మహేశ్వర్ రెడ్డి భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో పీఈటీలు రమేష్, నిరంజన్ యాదవ్, వెంకటయ్యలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
20 డిసెంబర్ 2023

## ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను కలిసిన ఖాజా మహేష్



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజకీయ కురువృద్ధుడు మాజీ కో ఆప్షన్ ఖాజా మహేక్ మంగళవారం హైదరాబాద్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను కలిసి శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ ఖాజా మహేక్ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మల్లు కుటుంబానికి బంటు ఖాజా మహేక్ అని బట్టి కొనియాడారు. ఆయన వెంట వాజిద్ మహేక్ హమీద్ మహేక్ లు ఉన్నారు.

## రైతులు భూమి కొలతలకై ఇచ్చిన దరఖాస్తులను వీలైనంత త్వరగా సర్వే చేయాలి

### - జిల్లా సర్వే అధికారి శ్రీరామ్



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** వనపర్తి జిల్లాలో ని మండలాల రైతులు భూమి కొలతలకై ఇచ్చిన దరఖాస్తులను వీలైనంత త్వరగా సర్వే చేసి వారి వారి హద్దులను చూపించాలని జిల్లా సర్వే అధికారి శ్రీరామ్ ఆయా మండలాల సర్వేలకు ఆదేశించారు. మంగళవారం సర్వే భూ కొలతలు జిల్లా కార్యాలయంలో అన్ని మండలాల సర్వే అధికారులతో అయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా మండలాల్లో సర్వే కోసం దరఖాస్తు పెండింగ్ కేసులను వివరించారు. మండలాల్లో రైతులు భూమి కొలతలకై ఇచ్చిన దరఖాస్తులను వీలైనంత త్వరగా సర్వే చేసి, వారి వారి హద్దులను చూపించాలన్నారు. బాగా పరిష్కారం, భూమి కొలతల విషయంలో ఆ సర్వే నంబర్ల పట్టాదారుల ఆమోదం తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్. తేజస్ నందు లాల్ పవర్ నుంచి వచ్చిన జిబి సెల్ దరఖాస్తులన్ని%శీ%టిని కూడా ఈ నెల వరకు పూర్తి చేయాలనీ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆయా మండలాల సర్వే అధికారులు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## ఈదమ్మ, మైసమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే



**గద్వాల మేజర్‌న్యూస్:** గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి మండల పరిధిలోని మల్లాపురం తాండా లో ఈదమ్మ, మైసమ్మ జాతర సందర్భంగా ఎమ్యెల్యే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులను పొందారు. ఎమ్యెల్యే వెంట జెడ్పిటిసి రాజశేఖర్, వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు ఉరుకుందు, రైతు బంధు సమితి అధ్యక్షుడు హనుమంతు, ఎంపీటీసీ తిమ్మప్ప, మండలం సర్పంచులు సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేష్ నాయక్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆంజనేయులు, చంద్రశేఖర్, అమరేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలంలో అంగన్వాడి టీచర్ వరలక్ష్మి భర్త గుముడాల సత్యన్న గౌడ్ నిన్న రాత్రి గుండెపోటుతో మరణించడం జరిగింది. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ ఘటనతో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి సిఐటియు




**పాలమూరు మేజర్ న్యూస్ :** ఏళ్ల తరబడి గ్రామాల్లో సేవలందిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.కురుమూర్తి డిమాండ్ చేశారు. సిఐటి జిల్లా కార్యాల యంలో శనివారం జరిగిన తెలంగాణ అండ్ వర్కర్స్ యూనియన్ సమావేశానికి ఆయన పాల్గొని మాట్లాడారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని ,కనీస వేతనాలు 26 వేల రూపాయలు అమలుపరచాలని, 10 లక్షల ఎక్స్గ్రేషియా, పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని వారు కోరారు .గత టిఆర్ఎస్ ప్రభుత్వము అవలంబించిన కార్మిక వ్యతిరేక విధానాలను వల్ల ఆ ప్రభుత్వాన్ని ఓడించి ఎన్నో ఆశలతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చారని. అట్టడుగు స్థాయిలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల చెందినవారు గ్రామపంచాయతీల్లో కార్మికులుగా పనిచేస్తున్నారని తెలిపారు, గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి ప్రభుత్వం ఆదుకోవాలని .నూతన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆ సంఘం కార్యదర్శి వెంకటేష్ నాయకులు కృష్ణయ్య, తిరుపతయ్య, బాలనాగయ్య, వెంకట రాములు, చెన్నయ్య, శేఖర్ రెడ్డి ,జ్యోతి నారాయణ, రామచంద్రయ్య, కేశవులు, అంజనేయులు, రాములు గౌడ్, బాల నరసింహులు, రాఘవేందర్, రాంబాబు పాల్గొన్నారు.

## పచ్చి రొట్టె ఎరువుల సాగుపై రైతులకు అవగాహన




**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలంలోని చాగాపురంలో మంగళవారం రైతు వేదిక నందు పచ్చి రొట్టె ఎరువుల సాగుపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. రైతు అవగాహన కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి భరత్ మాట్లాడుతూ సాధారణంగా రైతులు పంట వేసే ముందు పంట దిగుబడి కోసం ఎన్నో ఎరువులు వేస్తుంటారు. ఈ విధంగా అధిక పంట దిగుబడి పొందడానికి ఎక్కువగా రసాయన ఎరువులను ఉపయోగించడం వల్ల పంట దిగుబడి క్రమంగా తగ్గిపోతుంది. ఇందుకు గల కారణం అధిక రసాయన ఎరువులు ఉపయోగించడం వల్ల నేల సారవంతం కోల్పోయి క్రమంగా పంట దిగుబడి తగ్గుతుంది. ఈ క్రమంలోనే రైతులు తక్కువ ఖర్చుతో అధిక లాభాలను పొందటానికి పచ్చిరొట్టల ఎరువులు సాగు ఎంతో అనువైనదని చెప్పవచ్చు. ఈ విధంగా పచ్చిరొట్ట ఎరువులు భూమిలో వేయడం వల్ల భూమి సారవంతం అవ్వడమే కాకుండా కలుపు మొక్కలను నిర్వహిస్తూ రైతులకు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడిని అందిస్తుంది. ఈ క్రమంలో రైతులును వచ్చే వానా కాలానికి పచ్చి రొట్టె ఎరువుల సాగుకు సన్నద్ధత కావాలని రైతులను కోరడమైనది ఈ కార్యక్రమంలో గ్రామ రైతుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎర్రవల్లి గ్రామ గౌడ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక...



**వెల్దండ** మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామ గౌడ సంక్షేమ సంఘం నూతన కమిటీ అధ్యక్షునిగా పబ్బు పెద్దయ్య గౌడ్ ఎన్నికయ్యారు. మంగళవారం మండల కేంద్రంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు మట్ట వెంకటయ్య గౌడ్ సమక్షంలో ఎర్రవల్లి గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా శేఖర్ గౌడ్. ఉపాధ్యక్షులుగా పర్వతాలు గౌడ్. రామచంద్రయ్య గౌడ్. ప్రధాన కార్యదర్శిగా ఆంజనేయులు గౌడ్. కార్యదర్శిగా వెంకటయ్య గౌడ్. కోశాధికారులుగా పబ్బు రాజు గౌడ్. అభిలాష్ గౌడ్. సంయుక్త కార్యదర్శిగా పెద్దయ్య గౌడ్. ప్రచార కార్యదర్శులుగా వెంకటేష్ గౌడ్. శ్రీకాంత్ గౌడ్ కార్యవర్గ సభ్యులుగా మహేష్ గౌడ్ లను ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులని పూలమాల శాలులతో సన్మానించారు. గౌడ కులస్తులంతా తమ హక్కుల సాధన కోసం సంఘటితంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు గా మట్ట మదన్ గౌడ్. తిర్మన్ దాస్ నాగరాజు గౌడ్. మట్ట మదన్ గౌడ సంఘం మండల నాయకులు పాల శ్రీను గౌడ్. భరత్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## బాలాజీ సింగ్‌కు ఎమ్మెల్సీ ఇవ్వాలి - మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంబాల సుధాకర్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, నాగర్ కర్నూల్ జడ్పి వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్ కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంబాల సుధాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కల్వకుర్తి నియోజకవర్గం లో గ్రామ గ్రామాన తిరిగి తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసిపడేలా చేసిన వ్యక్తి బాలాజీ సింగ్ అని సుధాకర్ పేర్కొన్నారు. విదేశాలలో వ్యాపారాలు వదులుకొని తెలంగాణ కోసం సొంత ఆస్తులను సైతం కోల్పోయి ఎన్ని ఇబ్బందులు ఎదురైన ఎత్తిన జెండా వదలకుండా పోరాడి తెలంగాణ సాధించిన వారిలో బాలాజీ సింగ్ ఒకరని సుధాకర్ తెలిపారు. బీసీ సామాజిక వర్గం నుండి బాలాజీ సింగ్ కు ఎమ్మెల్సీ ఇవ్వడం న్యాయమైనదన్నారు. అంతేకాకుండా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నారాయణ రెడ్డి విజయం కోసం కీలక భూమిక పోషించారని చెప్పారు. బాలాజీ సింగ్ ఉద్యమ స్ఫూర్తిని గుర్తించి స్థానిక సంస్థల్లో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సామ శేఖర్, ఏనుగొండ నరేందర్, సామ మని, వెంకటేష్, సతీష్ తదితరులు ఉన్నారు.

## రేజిలింగ్‌లో శశింద్ర ప్రతిభ



**వీపనగండ్ల (మేజర్ న్యూస్):** రాష్ట్రస్థాయి ఎస్ జి ఫ్ అండర్-19రేజిలింగ్ పోటీలలో వీపనగండ్లకు చెందిన మధుగని శశింధ్ర ప్రతిభ కనబరచి మొదటి స్థానం సాధించాడు. హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయిలో జరిగిన రేజిలింగ్ పోటీలలో శశింధ్ర నల్గొండ తరపున పాల్గొని ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు మంగళవారం యువకుడు తెలిపాడు. మారుమూల గ్రామానికి చెందిన యువకుడు క్రిడల్లో రానించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## జెపి దర్గాలో మొక్కులు తీర్చుకున్న కాంగ్రెస్ నేతలు



**వెల్దండ :** ముఖ్యమంత్రిగా ఏనుముల రేవంత్ రెడ్డి. కల్వకుర్తి ఎమ్మెల్యేగా కసిరెడ్డి నారాయణరెడ్డి విజయం సాధించడం పట్ల. మండల కాంగ్రెస్ నేతలు మొక్కులు తీర్చుకున్నారు మంగళవారం జె. పి దర్గా వద్ద కందూరు చేసి దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థన నిర్వహించి నైవేద్యాలను సమర్పించారు కాంగ్రెస్ పార్టీ నేతలు వెల్దండ సర్పంచ్ భూపతిరెడ్డి. కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సంజీవ్ కుమార్ యాదవ్. కౌన్సిలర్ శాన్వాజ్ ఖాన్. జియాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్. ఉప సర్పంచ్ అలీ. రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కారు ట్రాక్టర్ డి ఇరువురికి గాయాలు





**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని పెట్రోల్ పంప్ సమీపంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు నవపేట్ మండలం ఉడిత్యాలకు చెందిన రమేష్ కుటుంబ సభ్యులతో కోరుకొండ దేవాలయం దగ్గరకు వెళ్తుండగా మిడ్జిల్ సమీపంలోని పెట్రోల్ పంపు దగ్గరకు రాగానే రాంరెడ్డి పల్లి నుండి జడ్చర్లకు వెళు తున్న వడ్ల ట్రాక్టర్ ను ఢీకొనడంతో కారులో ఉన్న ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి అటుగా వెళుతున్న బోయిన్పల్లి సర్పంచ్ నారాయణరెడ్డి పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను 108 లో జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు అన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి



**శ్రీరంగాపూర్ మేజర్న్యూస్:** శ్రీరంగాపురం మండలం వెంకటాపూర్ గ్రామంలో సింగనమోని బాలస్వామి అనారోగ్యంతో మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి మరణించిన కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది మరణించిన కుటుంబానికి శ్రీరంగాపూర్ మండల నాయకుడు బీరమ్ రాజశేఖర్ రెడ్డి వెంకటాపూర్ గ్రామ అధ్యక్షులు వెంకటస్వామి పిఎసిఎస్ డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయుడు ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాఘవేంద్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కురుమూర్తి, వెంకటాపూర్ జానంపేట చెరువు అధ్యక్షులు మన్యం కుమ్మరి వెంకటేష్ ,బాలకృష్ణ ,సాయన్న కృష్ణయ్య రాముడు చింతలయ్య గోవిందు శ్రీనివాస్ గౌడ్ తెలుగు రాముడు, తెలుగు ఆంజనేయులు యాదయ్య నరేష్ ప్రవీణ్ కుమార్ అందరు కలిసి సింగనమోని బాలస్వామి మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది కాంగ్రెస్పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రభుత్వం తరపున ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.

## బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన ఆలయ చైర్మన్



**గద్వాల మేజర్న్యూస్:** గద్వాలజిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల నియోజకవర్గం మల్దకల్లో త్వరలో జరగబోయే శ్రీశ్రీశ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు (మల్దకల్ జాతర) కు ఆలయ కమిటీ ఛైర్మెన్ ప్రహ్లాద రావు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని, వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని వారిని కోరారు. నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బంబు రామన్ గౌడు, జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి పిఏసీఎస్ ఛైర్మెన్ తిమ్మారెడ్డి, కౌన్సిలర్ మురళి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సత్య రెడ్డి, ఆలూరు రాము శెట్టి, పూడూరు శ్యామ్, నరేందర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాల్లో విద్యార్థుల కీలకం - పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ




**పాలమూరు మేజర్ న్యూస్ :** దేశానికి స్వతంత్ర%శీ% కోసం బ్రిటిష్ వాళ్లపై చేసిన పోరాటంలో లేదా తెలంగాణ రాష్ట్ర సాధానోద్యమంలో విద్యార్థుల పాత్ర చాలా కీలకం అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన పిడిఎస్యు జిల్లా జనరల్ కౌన్సిల్ సభల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రం కొరకు జరిగిన పోరాటంలో 1200 మంది బలిదానాలు చేశారన్నారు. విద్యార్థులు చేసిన మహెూన్నతమైన పోరాటాల తో నే విజయాలు సాధించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థుల హక్కులకై వారి సమస్యల పరిష్కారం కొరకు విద్యార్థులు పోరాడాలని కోరారు. విద్యార్థులకు ఏ సమస్య వచ్చిన అండగా పి డి ఎస్ యు జిల్లా నాయకత్వం ఉండాలని, చెడు మార్గంలోకి విద్యార్థులను పోకుండా చైతన్యం చేసి సమసమాజ స్థాపన కొరకు ముందుకు సాగాలని తెలియజేశారు. అనంతరం పి డి ఎస్ యు నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా కమిటి అధ్యక్షులుగా మారుతీ, ప్రధాన కార్యదర్శిగా సీతారాం, ఉపాధ్యక్షులుగా మధుసూదన్, సహాయ కార్యదర్శిగా సాయి కిరణ్, కోశాధికారి గా శివకుమార్ లతో పాటు మరో 8 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలి

### - సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు కిల్లే గోపాల్

**పాలమూరు మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని లేదంటే ప్రతిఘటన ఉద్యమాలు తప్పవని సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ అన్నారు.మంగళవారం స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన ఆ సంఘం పట్టణ జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్మిక వ్యతిరేక చర్యలను అవలంబిస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించి ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తుందన్నారు. లాభదాయకమైన ప్రభుత్వ రంగ సంస్థలను పకడ్బందీగా ప్రభుత్వమే నిర్వహించాలని,నష్టాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలకు ప్రభుత్వం చేయూతనివ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పకడ్బందీగా ప్రభుత్వ రంగ సంస్థల ఆదుకోవడంతోపాటు కొత్త రంగాలను కూడా ప్రభుత్వంలోకి తేవాలని కోరారు. కార్మిక వ్యతిరేక చర్యలను ఉపసంహరించుకోవాలని. నిత్యావసర ధరలను అదుపులో పెట్టాలని, కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, టాబ్లెట్లు మందుల ధరలను తగ్గించాలని మందులపైన జీఎస్టీ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ప్రాణాంతకమైన అత్యవసరమైన మందులపైన జీరో జీఎస్టీ ఉండాలని, బ్యాంకు, ఎల్ఐసి, పోస్టల్ ,టెలికాము బొగ్గు గనులు సిమెంటు ,స్టీల్ తదితర రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించాలన్నారు.అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, హమాలీలకు సమగ్ర చట్టం రూపొందించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సమావేశంలో సిఐటి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ కురుమూర్తి, కోశాధికారి బి చంద్రకాంత్,నాయకులు రాజ్ కుమార్,గోనెల ఆంజనేయులు, వర్ద గాలన్న, వర్ధ లక్ష్మయ్య పడాల వెంకటయ్య, మహేష్ శశి ఖాదర్ పాల్గొన్నారు.

## పాఠశాల మైదానానికి సంబంధించిన భూమిలో రోడ్డు వేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### - యన్మంగండ్ల యంపీటీసీ రామచంద్రయ్య

### - అలాంటిది ఏమీ లేదు : పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్, హెడ్ మాస్టర్



**నవాబ్పేట మేజర్ న్యూస్.** యన్మంగండ్ల గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానానికి సంబంధించిన భూమిలో రోడ్డు వేసిన రైతుపై చర్యలు తీసుకోవాలని యన్మంగండ్ల యంపీటీసీ రామచంద్రయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ పక్కనే ఉన్న ఓ రైతు రోడ్డు వేసిన ఈ సందర్భంగా మీడియా దృష్టికి తీసుకెళ్లి రోడ్డు వేసిన రైతుపై అతనికి సహాకరించిన గ్రామస్థులు ఎంతటి వారైనా సరే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొందరి సహాకారంతో అక్కడ రోడ్డు వేసారు అని సంబంధించిన అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిచో గ్రామ ప్రజల ఆధ్వర్యంలో భారీ ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.



***తహశీల్దార్ మల్లికార్జున రావు వివరణ..*** యన్మంగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానానికి సంబంధించిన భూమిలో రోడ్డు వేసిన విషయం పాఠకుల యాజమాన్య కమిటీ చైర్మన్ హన్మంతు నాయక్ హెడ్ మాస్టర్ వనజ సర్పంచ్ భర్త హన్మంతు లు కలిసి అట్టి మైదానంలో ఎవరు కబ్జా చేయలేదు ప్రహారీ గోడ నిర్మాణం కోసం లేవల్ చేయడం జరిగింది అని వెంటనే సర్వే ప్రకారం గోడ నిర్మాణం కోసం సర్వే చేయించి హద్దులు చూపించడం జరిగుతుందనితెలిపారు.



**ఎస్ఎంసీ చైర్మన్ హన్మంతు నాయక్..** మైదానం కోసం భూమిని చదును చేసి ప్రహారీ గోడ నిర్మాణం కోసం లేవల్ చేయడం జరిగింది అని పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ హన్మంతు నాయక్ హెడ్ మాస్టర్ వనజ సర్పంచ్ భర్త హన్మంతు తెలిపారు.కొందరు కావాలని ఆరోపణలు చేయడం సరికాదని వారు అంటున్నారు.

## చక్రపూర్ గ్రామ దేవతల పూజ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**మూసాపేట మేజర్ న్యూస్ :** మండలం చక్రాపూర్ గ్రామంలోని ద్వజస్తంభ ప్రతిష్టాపన మరియు గ్రామ దేవతలను (బొడ్రాయి) ప్రతిష్టించి మూడు సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా చక్రపూర్ గ్రామస్తులు అమ్మవారికి బోనాలతో నైవేద్యాన్ని సమర్పించారు. ఇట్టి పూజా కార్యక్రమానికి మంగళవారం ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామస్తులు ఎమ్మెల్యే గారికి ఘన స్వాగతం పలికారు. తధానంతరం ఉప్పరి రమేష్ ఉప్పరీ చిన్నమల్లయ్య తల్లి ఉప్పరి వెంకటమ్మ చనిపోయి పది రోజులు అయిన సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి జిఎంఆర్ సానుభూతి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు శెట్టి శేఖర్, మరియు బాలనరసింహులు చక్రపూర్ మాజీ సర్పంచ్ పెద్ద వెంకటయ్య మరియు లక్ష్మీనారాయణ,జగన్నాథ రెడ్డి, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీచుపల్లి కృష్ణానది లోని విగ్రహాలను పురావస్తు శాఖకు తరలింపు



**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలంలోని బీచుపల్లి కృష్ణా నదిలో మంగళవారం కృష్ణా నది దగ్గర ఉన్న నదిలో ఉన్న విగ్రహాలు గురించి గత కొద్ది రోజులుగా యూట్యూబ్లో వైరల్ కావడంతో పురావస్తు శాఖ సెంట్రల్ టీం మరియు తెలంగాణ టీం పురావస్తు శాఖ మండలం ఎంపీవో మరియు ఎర్రవల్లి మండలం ఆర్ఐనదిలో ఉన్న విగ్రహాలను పరిశీలించడం జరిగింది ఇక్కడ ఉన్నటువంటి వివిధ రకాలవిగ్రహాలను మ్యూజియానికి తరలిస్తున్నట్లు వారు తెలిపారు.

## జమ్మాపూర్ పాఠశాలను సందర్శించిన ఎంఈఓ



**పానగల్ (మేజర్ న్యూస్) :-** మండల పరిధిలోని జమ్మాపూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను మంగళవారం మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. అనంతరం తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల విద్యాసామర్థ్యాలు పరిశీలించి ధారాళంగా చదివిన విద్యార్థులను ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ అభినందించారు. పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు, విద్యార్థులకు నాణ్యతతో రుచికరంగా మధ్యాహన భోజనాన్ని అందించాలని ఒంట ఏజెన్సీలకు ఆదేశించారు, కార్యక్రమంలో సిఆర్పి గోవిందు ఉన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేసిన నాయకులు



**ఆత్మకూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మూలమల్ల గ్రామానికి చెందిన బోయ శీను (26) సోమవారం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన జెన్కో ఉద్యోగస్తులు రూ 11000 బిజెపి పార్టీ తరఫున రూ 10000, అలాగే కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి తన వంతు రూ 5000 లను ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పార్టీ నాయకులు ఉద్యోగస్తులు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్థాయి నాయకులు పెద్దలు,కార్యకర్తలు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల దుర్మరణం

## బాదిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి జూపల్లి



**పానగల్ (మేజర్ న్యూస్ ) :-** డీసీఎం వాహనం డీకొని ఇద్దరు యువకులు దుర్మరణం చెందిన సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. హెడ్ కానిస్టేబుల్ రాంచంధర్ కథనం ప్రకారం మండలంలోని దావాజి పల్లి గ్రామానికి చెందిన గడ్డం రాంబాబు(22), గడ్డం శివ(19) లతో పాటు శ్రీకాంత్ అనే ముగ్గురు యువకులు పల్సర్ ద్విచక్ర వాహనంపై దావాజి పల్లి గ్రామం నుంచి పానగల్ మండల కేంద్రానికి వస్తున్న సందర్భంలో అన్నారం గ్రామ సమీపంలో ఎదురుగా వచ్చిన డీసీఎం వాహనం డీకొనడంతో గడ్డం రాంబాబు అక్కడికక్కడే మృతిచెందగా గడ్డం శివ వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు, మరో యువకుడు శ్రీకాంత్ కు తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రికి తరలించారని తెలిపారు. ముగ్గురు యువకులు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం ప్రమాదంలో పూర్తిగా ధ్వంసమైంది. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ రామచందర్ తెలిపారు.

***తల్లితండ్రులకు జీవితంలో తీరని దుఃఖం: మంత్రి జూపల్లి***



అన్నారం గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుల మృతి వారి తల్లిదండ్రులకు జీవితంలో తీరని దుఃఖమని ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. రోడ్డు ప్రమాద సంఘటన తెలుసుకున్న ఆయన మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి మార్చురీలో ఉంచిన యువకుల మృతదేహాలకు నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను జూపల్లి కృష్ణారావు పరామర్శించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా కల్పించారు, మంత్రి జూపల్లి కృష్ణారావు వెంట మాజీ జెడ్పిటిసి కేతేపల్లి రవి, మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు, నాయకులు గోవర్ధన్ సాగర్, జయ రాములు సాగర్, పుల్లా రావు బ్రహ్మయ్య, దావాజీ పల్లి సర్పంచ్ వెంకటయ్య యాదవ్ వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# జనవరి 1నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరు జాబితాలో నమోదు చేయాలి.

### - జిల్లా కలెక్టర్ తేజస్సు నంద్ లాల్ పవార్ ..



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జనవరి 1, 2024నాటికి 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకునే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ సూచించారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ పై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం సాయంత్రం ఐ.డి. ఓ.సి. కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రివిజన్ ప్రకారం జనవరి 1 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి చేసుకునే యువతను ఓటరు జాబితాలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా రాబోయే ఎన్నికలకు అవసరమైన చోట కొత్త పోలింగ్ స్టేషన్ ల ఏర్పాటు, ఒకచోట నుండి మరో చోటుకు మార్చడం, లేదా పేర్లు మార్చడం, అవసరం లేని చోట తొలగించడం వంటివి ఏమైనా ఉంటే ప్రతిపాదనలు ఉంటే పంపించాలని కోరారు. పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ కు ఇది సువర్ణావకాశం అని దీనిని సద్వినియోగం చేసుకొని ప్రతిపాదనలు ఇవ్వాల్సిందిగా రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎస్. గాంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్ తిరుపతి రావు, భా.రా.స నుండి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, కాంగ్రెస్ నుండి జిల్లా అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, సి.పి. యం నుండి జబ్బార్ , బి.ఎస్.పి నుండి గణపురం కృష్ణ, తహశీల్దార్ రమేష్ రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి

### జిల్లా యస్.పి యోగేష్ గౌతమ్ ఐపియస్



**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా యస్.పి యోగేష్ గౌతమ్ ఐపీయస్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ... నారాయణపేట జిల్లా, మక్తల్ పరిధిలో దొంగతనాలు పెరుగుతున్నందున పోలీస్ పెట్రోలింగ్ పెంచడం జరిగింది అని మరియు గ్రామాలలో, పట్టణ కేంద్రంలోని కాలనీలలో ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చిన అనుమానిత వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీస్ వారికి డయల్ 100 లేదా 24/7 పోలీసు కంట్రోల్ రూమ్ 8712670399 కి, లేదా సంబంధిత లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని యస్.పి తెలిపారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో పూర్తిస్థాయి పెట్రోలింగ్ పెంచడం జరిగిందని పెట్రో కార్ పెట్రోలింగ్, బ్లూ కోట్స్ పెట్రోలింగ్, అలాగే మఫ్టీలో పోలీసులను మరియు టాస్క్ ఫోర్స్ పోలీసుల ద్వారా నిరంతరం నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని యస్.పి తెలిపారు. దొంగతనాల నిర్మూలనకు పూర్తిస్థాయి చర్యలు తీసుకోవడం జరుగుతుందని యస్.పి తెలిపారు. అలాగే పాత నేరస్తుల పై నిఘా ఏర్పాటు చేసి ప్రతిరోజు వారిని తనిఖీ నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు ఎవరైనా గ్రామాలలో ఎక్కువ రోజులు ఇండ్లకు తాళం వేసి టూర్లు లేదా బంధువుల ఊర్లకు వెళ్లినచో సంబంధిత లోకల్ పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని ఆయ ఏరియాల్లో ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసి పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని యస్.పి తెలిపారు. గ్రామాలలో ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలు చేయడానికి భయపడతారని మరియు అసాంఘిక కార్యకలాపాలు నిర్మూలించడానికి అవకాశం ఉంటుంది కావున ప్రతి గ్రామంలో ప్రజలు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని యస్.పి కోరారు.

## మెగా డీఎస్సీకి ముందు టెట్ నిర్వహించాలి...టెట్ పోరాట కమిటీ సమితి



**మరికల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసే ముందు మరోసారి తెలంగాణ టెట్ నిర్వహించాలని టెట్ పోరాట కమిటీ సమితి సభ్యులు బి.మహేష్ సురేష్, హరీష్ తెలిపారు. మంగళవారం హైదరాబాదులో పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి బుర్రం వెంకటేశం కు కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల బీఈడీ, డీఈడీ సెకండ్ ఇయర్ పూర్తిచేసుకుని టెట్ కోసం ఎదురు చూస్తున్నారని, టెట్ నిర్వహించిన తర్వాతే మెగా డీఎస్సీ నిర్వహించాలని తెలిపారు. మెగా డీఎస్సీలో కనీసం 20 వేల పైచిలుకు ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# దివ్యాంగులు స్ఫూర్తి ప్రదాతలుగా నిలవాలి

## అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; సమాజంలో దివ్యాంగులు సకలాంగులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారి మనోధైర్యం ,ఆత్మస్థైర్యం అందరికీ స్ఫూర్తి దాయకమని అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్ అన్నారు.మంగళ వారం సంగారెడ్డి పట్టణంలోని డా బి. ఆర్. అంబేద్కర్ స్టేడియం గ్రౌండ్స్ లో మహిళా, శిశు , దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అద్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలను అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్ ప్రారంబించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతికూలతలను అదిగమిస్తూ అసమాన విజయాలను సాదించే దివ్యాంగులు ఎంతో మందికి స్ఫూర్తి ప్రదాతలుగా నిలుస్తారన్నారు.



దివ్యాంగులలో మనోస్థైర్యం ఆత్మస్థైర్యం అందరికన్నా ఎక్కువగా ఉంటుందని, ఈ క్రీడా పోటీలలో తమ పూర్తి శక్తి సామర్థ్యాలు ఉపయోగించి గెలవాలని కోరారు.జిల్లాస్థాయి దివ్యాంగుల ఆటల పోటీలలో శారీరక వైకల్య సమస్యలను అదిగమించి ఉత్సాహంగా పాల్గోంటున్న వారందరిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు.అనంతరం క్రీడా పోటీలను ప్రారంబించారు. దివ్యాంగులకు నిర్వహించిన చెస్,క్యారమ్,వీల్ చైర్స్ రేస్,రన్నింగ్ ,షాట్ పుట్ పోటీలను ఆయన వీక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సంధ్యారాణి, జిల్లా యువజన క్రీడల అధికారి రామచందర్ రావు, డి ఆర్ డి ఏ అదనపు పీడి సూర్యారావు, సిడిపివోలు, దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు , పి ఈ టి లు, ఎన్ ఎస్ ఎస్, ఎన్ సి సి వాలంటీర్లు, క్రీడాకారులు,తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలే ప్రధాన ఎజెండాగా పనిచేస్తాం

## అందోలు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాంబాబు
## అందోల్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



అందోల్ మేజర్ న్యూస్ : జర్నలిస్టుల సమస్యలే ప్రధాన ఎజెండాగా నూతన ప్రెస్‌క్లబ్ కార్యవర్గం పనిచేస్తుందని నూతనంగా ఎన్నికైన అందోలు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎ.రాంబాబు ముదిరాజ్ అన్నారు. మంగళవారం అందోలు మండలం మాసానిపల్లి శివారులోని ఫాంహౌస్‌లో జరిగిన నూతన కార్యవర్గ ఎన్నిక అనంతరం మాట్లాడారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలకు సంబందించి రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి దామోదర రాజనర్సింహా దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు.భవిష్యత్తులో యూనియన్‌ను బలోపేతం చేయడంతో పాటు అందోల్ నియోజకవర్గంలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. తమ యూనియన్ ఏ రాజకీయ పార్టీకో, యూనియన్‌లకు కొమ్ముకాయదని, న్యాయం దిశగా తమ పయనం ఉంటుందన్నారు. రానున్న రోజుల్లో క్లబ్ ఆద్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టి అందోల్ ప్రెస్‌క్లబ్‌ను మరింత అభివృద్ది చేసుకుందామన్నారు. అందోలు ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం అందోల్ ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అద్యక్షులుగా ఎ.రాంబాబు ముదిరాజ్, గౌరవ అద్యక్షులుగా పి.సంతోష్‌కుమార్, ఉపాద్యాక్షులుగా చంద్రశేఖర్(రాజు), చాపల సత్యం, ప్రధాన కార్యదర్శిగా సంజీవ్‌కుమార్, సహాయ కార్యదర్శిగా ఉమాశంకర్, మెట్టు రమేశ్, ప్రచార కార్యదర్శిగా ఎ.నర్సింలు, సంయుక్త కార్యదర్శిగా సందీప్‌కుమార్, కోశాధికారిగా జి.సంతోష్‌కుమార్, కార్యదర్శులుగా మహమ్మద్ ఫయాక్, వి.అశోక్, గౌరవ సభ్యులుగా మధు, శ్రీశైలం, గోవర్ధన్, నదరి రమేశ్, షాహీద్, రాజు, శరణ్, ఎం.నాగేష్, శ్రీకాంత్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# ఆర్థిక మద్దతు పథకాల లక్ష్య సాధనకు బ్యాంకర్లు సహకరించాలి

## డిఆర్ఓ నగేష్




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లాలో వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్యసాధనకు రుణాలు అందించడంలో బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని జిల్లా రెవిన్యూ అధికారి నగేష్ బ్యాంకర్లను కోరారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో బ్యాంకర్లు , జిల్లా అధికారులతో రైతులకు రుణాల పంపిణీ, స్వయం సహాయక సంఘాల రుణాలు, రికవరీ, పీఎం జి.పి.వై. రుణాలు, ఎస్సీ, బిసి, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల పథకాలకు సంబంధించి ఋణ లక్ష్య పురోగతి పై డి.సి.సి, డి.ఎల్.ఆర్.సి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ వివిధ ఆర్థిక మద్దతు పథకాలకు సంబంధించి వంద శాతం లక్ష్యసాధనకు బ్యాంకర్లు, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రాధాన్యత, ప్రాధాన్యే తర రంగాలకు సంబంధించి జిల్లాలో రూ.7800 కోట్ల రుణాలు అందించడం లక్ష్యం కాగా, ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ నెలాఖరు వరకు వివిధ బ్యాంకుల ద్వారా రూ.7911.21 కోట్ల రుణాలు అందించినట్లు ఎల్ డి ఎం గోపాల్ రెడ్డి తెలిపారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లో భాగంగా షెడ్యూల్ మేరకు జిల్లాలోని ఆయా గ్రామ పంచాయతీలో అన్ని బ్యాంకులు పాల్గొని బ్యాంకుల ద్వారా అమలవుతున్న ఆయా పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ,అర్హులైన వ్యక్తులను పథకాలలో నమోదు చేయలని ఎల్ డి ఎం బ్యాంకర్లకు సూచించారు.అనంతరం నాబార్డ్ కు సంబంధించిన 2024-25 జిల్లా పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్డియం గోపాల్ రెడ్డి, ఆర్ బి ఐ ఎజియం తాన్యా ,నాబార్డ్ డిడిఎం కృష్ణ తేజ, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, మెప్మా పీడీ గీత, జిల్లా పరిశ్రమల శాఖ జిఎం ప్రశాంత్ ,వ్యవసాయ శాఖ జేడి నరసింహారావు,ఉద్యాన శాఖ డిడి వెంకటేశ్వర్లు,సంక్షేమ శాఖల అధికారులు, అన్ని బ్యాంకుల కంట్రోలర్ లు, తదితరులు పాల్గొన్నారు.



# 20న టిడిఎస్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; ఈనెల 20న ఆదాయపు పన్ను శాఖ టీడీఎస్ విభాగం ఆధ్వర్యంలో జిల్లాలో అన్ని శాఖల డిడిఓ లకు ఆదాయపు పన్ను, టీడీఎస్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. 20న ( బుధవారం )ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు సంగారెడ్డి, ఆందోల్ డివిజన్ల డిడిఓ లకు, మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు జహీరాబాద్, నారాయణ్ ఖేడ్ డివిజన్ ల డిడిఓ లకు సంగారెడ్డి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో టిడీఎస్ నిబంధనలు,ఆదాయపు పన్ను చట్టంలోని నిబంధనలపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఇట్టి అవగాహన కార్యక్రమానికి పై చూపిన నిర్దేశిత సమయంలో ఆయా డివిజన్ల పరిధిలో గల అన్ని శాఖల డి డి ఓ లు హాజరు కావాల్సిందిగా కలెక్టర్ సూచించారు.

## పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** హైదరాబాద్ జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి ఆలయంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మంగళవారం కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి సతీమణి శారదా రెడ్డి అమ్మవారికి ప్రత్యేక బోనాన్ని సమర్పించారు. అనంతరం ఆలయంలో తన ఇద్దరు కుమారులు నవనీత్ కుమార్ రెడ్డి, మనోజ్ కుమార్ రెడ్డిలతో కలిసి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి భక్తి శ్రద్ధలతో నైవేద్య సమర్పించారు.ఈ కార్యక్ర మంలో మణిగిల్ల సర్పంచ్ సరితా తిరుపతిరెడ్డి, నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహబుబ్ నగర్ ఎమ్మెల్యే యేన్నం శ్రీనివాస్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన మద్దూర్ కాంగ్రెస్ నాయకులు



**మద్దూరు మేజర్ న్యూస్ :** మంగళవారం రోజు మహాబూబ్నగర్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని కలిసి వారికి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు రవికుమార్ విజయ్ కుమార్ బాలు వెంకట్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## మన్నే జీవన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



**నవాబ్‌పేట మేజర్ న్యూస్** .యువ పారిశ్రామిక వేత్త మన్నే జీవన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా యంజేఆర్ అసోసియేషన్ సభ్యులు నరేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసారు.ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ యువనేత జీవన్ రెడ్డి పేద ప్రజలకు అనేక రకాలుగా ఆదుకోవాలని ఆయన ఆకాంక్షతో యంజేఆర్ అసోసియేషన్ స్థాపించడం జరిగింది అని తెలిపారు.చాలా మంది యువతకు తన పరిశ్రమలో ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత ఆయనదే అని అన్నారు .ఈ సందర్భంగా విద్యార్థులు ఆనందం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఇంధనాల కంపెనీ వల్ల ముందు భవిష్యత్ తరాలకు కాలుష్య ప్రమాదం పొంచి ఉంది



**మరికల్ మేజర్ న్యూస్ :** నిర్మల్ జిల్లా దిలావూర్ పూర్ మండల కేంద్రంలో 38 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ కంపెనీ వల్ల కలిగే దుష్ప్రభావాలను తెలుసుకోవడానికి చిత్తనూరు ఇథనాల్ కంపెనీ పరిసరాలను, ఆ కంపెనీ వల్ల కలిగే కాలుష్యాన్ని చుట్టుపక్కల గ్రామాల ప్రజలను అడిగి తెలుసుకోవడానికి దిలావర్ పూర్ నుండి ఒక 30 మంది రైతులు వచ్చి చిత్తనూరు, ఏక్లాస్ పూర్, జిన్నారం తదితర గ్రామాల తిరిగి ప్రజలను అడిగి వివరాలను తెలుసుకున్నారు. వారికి ఆ కంపెనీ వల్ల కలిగే దుష్ప్రభావాలను తెలుసుకొని ఆశ్చర్యానికి లోనయ్యారు. ఆ కంపెనీ వల్ల గాలి, నీటి భూగర్భ కాలుష్యం ఏర్పడుతుందని మొత్తంగా పర్యావరణం దెబ్బతింటుందని తెలుసుకున్నరు. వాళ్ల సుదీర్ఘ 2 సంవత్సరాల పోరాటానికి సంబంధించిన విషయాలను ఆ కంపెనీకి వ్యతిరేకంగా పోరాడడంతో వారిపై జరిగిన అమానుష అక్రమ దాడిని తెలుసుకొని ఆవేదనకి లోనయ్యారు. చిత్తనూరు ఇథనాల్ పరిసరాలను సందర్శించినందుకు మాకు చాలా విషయాలు తెలిశాయని రైతుల పాల్దే అనిల్, ముత్యంరెడ్డి, నందఅనిల్, గంగరెడ్డి సాయిరెడ్డి, నర్సయ్య, రాజారెడ్డి, రమణ, దయాకర్, సుకేష్, విజయ్, వీరప్ప, ఇర్ఫాన్, ఇషాక్, సాయినాథ్, రవి, నాగరాజు తదితరులు తెలిపారు.

## ఉపాధ్యాయుల శిక్షణ శిబిరానికి హాజరై పలు చూచనలు అందించిన కలెక్టర్ శ్రీ కోయ హర్ష



**దామరగిద్ధ మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన ఉపాధ్యాయ శిక్షణ కార్యక్ర మనికి జిల్లా కలెక్టర్ శ్రీహర్ష, విద్యాధికారి అబ్దుల్ ఘనిలు హాజరు అయి ఉపాధ్యాయులకు సూచనలు, సలహాలు అందించారు కార్యక్రమం లో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి విద్యాసాగర్, జాలీ ఫోనిక్స్ టీమ్, డిఆర్పి ల ద్వారా ఎఫ్. ఎల్. ఎన్ 2.0 కార్యక్రమంలో పరిశీలించారు అనంతరం మండలంలోని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా ఏ యం ఓ మాట్లాడుతూ పాఠశాలలను %ఖీాచీ% లోని ఆరు అంశాలను ప్రతి పాఠశాలలో ప్రతి ఉపాధ్యాయులు అమలు చేయాలి అన్నారు. అవి అలైన్మెంట్ టెక్ట్స్ బుక్స్, వర్క్ బుక్, మరియు లెసన్ ప్లాన్స్ 5o1 విధానం లో బోధన మరియు మూల్యాంకనం. ఉపాధ్యాయుల సహకారం తో విద్యార్థుల వర్క్ బుక్స్ పూర్తి చేయాలన్నారు ఉపాధ్యాయులు ఎప్పటికి అప్పుడు వర్క్ బుక్స్ ను మూల్యాంకనం చేయాడంతో పాటు ప్లాన్ యాఫ్ లో నెల వారిగా నమోదు చేసి ప్రతి పాఠశాలలో లైబ్రరీ పిరియడ్, లైబ్రరీ బుక్స్ ఉపయోగించాలన్నారు ఈ కార్యక్రమం లో %ూమీ% విద్యాసాగర్, %ూూ% శ్రీనివాస్, %జనవీ% లు మరియు %ఐ౯్రా, జ౯్రా% మహిపాల్, ఉషన ప్ప శ్రీనివాస్, వీరుమల్లేష్, రాజునాయక్, భాస్కర్ రెడ్డి, రాజునాయక్, శ్రీకాంత్, అపర్ణ, రాఘవేందర్, జానకి రాములు, రసీద్ కూలీఫోనిక్స్ టీం, మండల ఉపాధ్యాయులు పాలుగోన్నారు.

## దివ్యాంగులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి

### - జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ చీర్ల శ్రీనివాసులు



**గద్వాల మేజర్ న్యూస్:** దివ్యాంగుల కు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ చీర్ల శ్రీనివాసులు అన్నారు. మంగళవారం జిల్లా లో ఇండోర్ స్టేడియం నందు దివ్యాంగులు మరియు వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సాధికారత శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మేనరికం పెళ్లిళ్ల వలనే 50 శాతం అంగవైకల్యం కలుగుతుందని అన్నారు. డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం జరగాల్సి ఉండగా ఎన్నికలు ఉన్న సందర్భంగా ఈరోజు ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. దివ్యాంగులు సామాజికంగా, శారీరకంగా, కుటుంబ పరంగా ఎలాంటి వివక్షతలకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. అంగ వైకల్యం ఉన్నంత మాత్రాన దివ్యాంగులు ఏ విషయంలో కూడా తక్కువ కాదని, మనసుంటే మార్గముంటుంది అనే విదంగా అవరోదాలను ఎదుర్కొని ముందుకు వెళ్లాలని అన్నారు. దివ్యాంగులు నిత్య చైతన్యవంతులుగా ఉండేందుకు ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను చేపడుతుందని తెలిపారు. దివ్యాంగుల సాధికారత కోసం విద్య, ఉపాది, ఆరోగ్య భద్రత మౌళిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తున్నదని, వారి కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా చెస్, క్యారమ్స్, షాట్ పుట్స్, 100 మీ, 200 మీటర్ల పరుగు పందెం వంటి క్రీడల పోటీలలో దివ్యంగులు పాల్గొని గెలుపొందిన వారికీ బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీ.ఈ.ఓ కాంతమ్మ, జిల్లా సంక్షేమ శాఖ అధికారి ముసాయిదా బేగం, జిల్లా క్రీడా అధికారి బి.ఎస్ ఆనంద్, డా.రాజు, డా. హేమలత, అందుల పాఠశాల విద్యార్థిని విద్యార్థులు , దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## టైగర్ ప్రొటెక్షన్ బేస్ క్యాంప్ వాచర్లకు పది లక్షల జీవిత భీమా అమలు

### - డిఎఫ్ఓ రోహిత్ గోపిడి





**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:**అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ అటవీ ప్రాంతంలో అటవీ తల్లి ఒడిలో బేస్ క్యాంప్ వాచర్లుగా అంకిత భావంతో సేవలను అందిస్తునందుకు గుర్తింపుగా ఫీల్డ్ డైరెక్టర్ అమ్రాబాద్ టైగర్ రిజర్వు సర్కిల్ క్షితిజ చేతుల మీదుగా, డిఎఫ్ఓ రోహిత్ గోపిడి. అమ్రాబాద్ ఎఫ్డీఓ విశాల్ సమక్షంలో టైగర్ ప్రొటెక్షన్ బేస్ క్యాంప్ వాచర్లకు స్టేట్ లో మొట్ట మొదటి సారిగా పది లక్షల జీవిత భీమా చేయించడం జరిగింది దానికి సంబందించిన పాలసీ కాపీలను వాచర్లకు అందచేయడం జరిగింది అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలోని వివిధ రేంజ్ లలో పని చేస్తున్న బేస్ క్యాంప్ వాచర్లకి ఆయా రేంజ్ అధికారుల ఆధ్వర్యంలో పాలసీ సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగినది కార్యక్రమంలో రేంజ్ అధికారులు మద్దిమడుగు ఆదిత్య ,అమ్రాబాద్ రేంజ్ , గురుప్రసాద్ దోమల పెంట రేంజ్ , రవి కుమార్ మన్నానుర్ రేంజ్ ముజీబ్ గౌరీ. ఫారెస్ట్ అధికారులు వాచర్లు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పగడ్బందీగా చేపట్టాలి

### : అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

**పాలమూరు మేజర్‌న్యూస్:** పారిశుద్ధ్య పనులను పగటిబందిగా చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. మంగళవారం ఉదయం





ఆయన పట్టణంలోని కుమ్మరిగే రి, హనుమాన్ పుర, మార్కెట్ యార్డ్, క్లబ్ టవర్ రాజేంద్రనగర్ పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. తడి-పొడి చెత్త వేరు చేసే వాహనం ను పరిశీలించారు. కొయిల్ కొండ వద్ద ఉన్న మునిసిపల్ డంపింగ్ యార్డ్ %డ% డ్రై-రిసోర్స్ సెంటర్ ను పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ - డి ప్రదీప్ కుమార్, మున్సిపల్ ఇంజనీర్ బసవరాజ్, డి.ఇ బెంజిమేన్, ఏ ఇ పృథ్వీ, సాయిరాం, ఇన్స్ పెక్టర్ లు వాణి కుమారి, గురు లింగం, వజ్రా కుమార్ రెడ్డ్, జవాన్‌లు అదరపు కలెక్టర్ వెంట ఉన్నారు.